# మినీ కథలు:

## కారూ-సైకిలూ



మహేశ్వర్

ఆబిడ్స్ సెంటర్లోంచి ఓ కారు అతి వేగంగా దూసుకుపోతోంది. సుమారు రాత్రి ఎనిమిదిగంటల సమయం. కారులో భార్యా-భర్తా వున్నారు. భర్త తీసుకువెడుతున్న వేగానికి భార్యకి కంగారు పుట్టుకొస్తోంది. రెండు మూడు సార్లు స్పీడు తగ్గించమన్నా చెవికెక్క లేదతనికి. గన్ ఫౌండ్రీ దగ్గర పోలీస్ యిన్స్పెక్టర్ కారు నాపాడు.

"ఎక్స్‌క్యూజ్‌మీ సార్....మీరు కారుని అతివేగంగా నడిపిస్తున్నారు" కారుమీద గౌరవంతో వినయంగా.

"థాంక్యూ ఫర్ యువర్ కాంప్లిమెంట్స్ యిలా నడపడమే నా హాబీ" తలను కిటికీలోంచి బయటికి పెడుతూ అతను.

"కారు లైట్లుకూడా వెలగడం లేదే.."

"మరేం కొంప మునగలేదు.. బయట యున్ని తగలడ్డాయిగా."

"బ్రేక్స్ సరిగా వర్క్ చేయటంలేదనిపిస్తోంది?"

"అవును మరి కారుకొన్ననాటివి. చాలా కాలమైంది. యింకా పాడైపోకుండా వుంటాయా బుద్ధుందా....?"

"అది సరే మీ లైసెన్స్ చూపించండి ఓ సారి"

"పదేళ్ళ నుంచీ లేనిది యిప్పుడెక్కడ్నుంచి తెమ్మంటారు?"

"అంటేఒక్కసారి నాలుగు తప్పులు." కాసింత గట్టిగా అనేసరికి అతని భార్య, "ప్లీజ్ అతని మాటలు లెక్క చేయకండి. పేకాటలో డబ్బు బాగా నష్టపోయినప్పుడు బాగా త్రాగుతారు. త్రాగినప్పుడే అలా ప్రవర్తిస్తుంటారు."

కాసేపు గుడ్లప్పగించిన యిన్స్పెక్టర్, "సరే జాగ్రత్తగా వెళ్ళండి" అన్నది పూర్తికాకుండానే కారు విమానంలా దూసుకుపోయింది.. ఆ ఇన్స్పెక్టరుకి లైటు లేకుండా సైకిలు మీద వస్తున్న వ్యక్తి కనిపించాడు. చాలాసేపు బ్రతిమాలాడు వదిలేయమని- నిష్ప్రయోజనం.

"రూల్సంటే రూల్సయ్యా. రేపు కోర్టుకొచ్చి తీసుకెళ్ళు."

"హాస్పిటల్ కెళుతున్నాను. మా అబ్బాయికి సీరియస్‌గా వుంది. కావాలంటే యిదిగో విజిటింగ్ కార్డు."

కాకీ బట్టలవానికి జాలి కలగలేదు. కారుకు సడలించబడిన చట్టం, సైకిలుకు గట్టిగా బిగుసుకుంది.

## అక్షయం



వెల్లూరి సీతారామజైన్స (కరావ)

పుణ్యంకోసం కొంతమంది ఏకాదశి వుపవాసా లుంటారు. కొవ్వెక్కినవాళ్ళు డైటింగ్ చేస్తూంటారు. అజీర్ణ రోగులు అన్నాన్ని విసర్జిస్తారు.

జోగులుకూడా అప్పుడప్పుడు అన్నానికి దూరంగా వుంటాడు.

కాని జోగులు పై మూడు వర్గాలకి చెందిన మనిషి కాడు. వాడికి తిండిమీద అపారమైన ప్రేముంది. దేన్నయినాతినిహరాయించుకునే శక్తివుంది. కాని జోగులు యాచకత్వాన్ని బ్రతుకుతెరువుగా మలుచుకున్నవాడు.

ధర్మ దేవత కుంటి నడకలు నడవడం వల్ల జోగులు పని తలక్రిందులైంది. యాచకులు పెరిగారు. ధర్మాత్ములు తగ్గారు. మంది ఎక్కువయితే మజ్జిగ పలుచబడుతుంది. ముష్టివల్ల జోగులు తండ్రి చిన్న గుడిసె సంపాదించగలిగాడు. జోగులు సంపాదించడంపోయిగుడిసెనిఅమ్మేశాడు. ఆదాయం బాగా లేకున్నా జోగులు కుల వృత్తిని వదల లేకున్నాడు.

జోగులు అన్నం చూసి మూడు రోజులైంది.

జోగులు నీరసంగా ఓవర్ బ్రిడ్జి క్రింద వున్న అయ్యప్ప టీ స్టాలు ముందు నిలబడి చేతిలో వున్న సత్తుగిన్నెకేసి చూశాడు. పదిపైసలు కనిపించాయి. జోగులుకి అన్నం తిన్నంత సంబరం కల్గింది. ఆ పైసలకి ఆ హోటల్లో టీ అనబడే వేడీ్నళ్ళు వస్తాయి.

రైతుని వెన్నుఎముకగా పొంగిపోయే ఆంధ్రదేశంలో ధాన్యలక్ష్మి విరగపండు